www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 259 శనివారం, మే 31, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## కాళేశ్వరంపై
# మరోమారు కుట్రలు



●ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ ●కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం ●కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ ●ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం ●పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

/హైదరాబాద్,మే 30: కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామీర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి.

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు
# గట్టిగా బుద్ధి చెప్పాం

- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన



శ్రీనగర్,మే 30: పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత సరిహద్దు భద్రతా దళాలపై దళాల సామర్థ్యం అభినంద నీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను ధీటుగా తిప్పికొట్టిన భార త

వివరాలు 2లో



## తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

/హైదరాబాద్,మే 30: రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది.

## రాజకీయ కక్షతోనే
# కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్



/గజ్వేల్,మే 30: కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోప ణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచార ణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పట వరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ

వివరాలు 2లో

## సైన్యం సాహసాన్ని
# తక్కువ చేస్తారా..?

☛ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా ☛పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా ☛రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన ☛పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం ☛కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు☛మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ,మే 30: భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండి పడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో

వివరాలు 2లో

## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల
# కోట్ల పెట్టుబడులు

- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం




/హైదరాబాద్,మే 30: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను

వివరాలు 2లో



వివరాలు 2లో

## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

- పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం



వివరాలు 2లో

## ఆ దయ్యాలు ఎవరో
# కవితే చెప్పాలి

- ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



/హైదరాబాద్,మే 30: బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత

వివరాలు 2లో

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# టైరు పేలి బస్సు దగ్ధం

**సూర్యాపేట,మే 30:** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు-ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

### - సుప్రీం ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,మే 30:**నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విష యంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్‌ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్‌ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డును ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్‌ఈబీ వినిపించిన వాదన ను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

**/హైదరాబాద్,మే 30:**ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷-లఫైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షిం చారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపిం చిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

### - 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

**/హైదరాబాద్,మే 30:** హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కష్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కష్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కష్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**/హైదరాబాద్,మే 30:**ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ము కున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

షామిర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశంపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసా గుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినం గా జవాబిస్తామని హెచరించారు.ఇటీవల చేపట్టి న సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వా త తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్‌ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్‌ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంత కాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్‌ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించ కుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు-సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని


# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

### • పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



**/పాట్నా,మే 30:** ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు.

## జాకారం మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ములుగు ప్రతినిధి మే 31(బీపీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లాలోని జాకారం గ్రామం నందు గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల మినీ గురుకులంలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశం పొందడానికి ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థినిలు, బాలికల తల్లిదండ్రులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పుట్టిన తేదీ, కులం, ఆదాయం సర్టిఫికెట్ల తో నేటి నుండి జూన్ 6వ తేదీ 2025 లోగా జాకారం మినీ గురుకులంలో దరఖాస్తులు సమర్పించి మినీ గురుకులంలో ప్రవేశాలు పొందగలరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాకారం మినీ గురుకులం ప్రిన్సిపాల్ ఎం అనిత ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఒకటవ తరగతిలో 30 సీట్లు, రెండవ తరగతిలో 12, మూడో తరగతిలో ఐదు సీట్లు భర్తీ చేయనున్నామని ఈ ప్రకటన ద్వారా తెలియపరుస్తున్నారు

## తాటి చెట్లను జేసీబీతో తొలగించిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి




**మొగుళ్లపల్లి ప్రతినిధి మే 30(పీపుల్స్ న్యూస్):** మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన బోయిని అనిల్ కుమార్, బోయిని శ్రీకాంత్ అనే వ్యక్తులు జేసీబీ సహాయంతో తాటివనం చెట్లను తొలగించారని, ఈ దుండగులపై సంబంధిత శాఖ అధికారులు క్రిమినల్ కేసులో నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన తన చరవాణితో విలేకరులతో మాట్లాడారు. గురువారం రోజున కొర్కిశాల గ్రామానికి చెందిన పై వ్యక్తులు తమ భూమి ఒడ్డుకు..అసైన్మెంట్ భూమిలో ఉన్న తాటివనం చెట్లను జేసీబీతో తొలగించి గౌడ కులస్తుల ఉపాధిని దెబ్బ తీశారని, గీతా వృత్తినే నమ్ముకుని జీవనాధారం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల ఉపాధిపై దెబ్బతీసిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన అధికారులను కోరారు. ఈ విషయాన్ని జై గౌడ ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ వేముల శ్రీనివాస్ తో ఫోన్ ద్వారా విషయం తెలుపగా..దరఖాస్తు ఇవ్వండి..ఎంక్వైరీ చేసి తాటి వనం చెట్లను నరికిన బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## "పట్టించండి.. పారితోషికం తీసుకోండి..!

**ములుగు ప్రతినిధి మే 30 (పీపుల్స్ న్యూస్ ):**మంగపేట 2018 సంవత్సరంలో నమోదైన క్రైమ్ నెంబర్ 104/201 కేసులో మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన రాంపూరీ రాజేష్ ఏ ఎంపురం రాజేష్,ఏ పొట్టెన్న తండ్రి కొట్టెన్న కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని ఆయన ఆచూకీ తెలిపిన, పట్టించిన వారికి తగిన పారితోషికం ఇవ్వనున్నట్లు ఎస్సై తిరునగరి వెంకట రంగ సూరి తెలిపారు.

శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ..రాజేష్ 8 కేసుల్లో నిందితుడిగా ఉండి గత కొంత కాలంగా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తప్పిం చుకుని తిరుగుతూ కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదన్నారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు 8712670092, 87126700093కి సమాచారం అందించి పోలీసులకు సహకరిం చాలని వారి పేర్లు గుప్తంగా ఉంటాయని వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని ఎస్సై సూరీ తెలిపారు.

## ఆలయంలో ప్రదక్షిణ ఎలా చేయాలి?




ధ్వజస్తంభానికి జీవధ్వజం, దారు బేరం అనే మరో పేరు కూడా ఉంది. దారువు అంటే చెక్క అని అర్థం. మద్ది, పనస, బొగడ, వేగిస, రావి, మారేడు, మోదుగ వృక్షాలను ధ్వజస్తంభాల కోసం ఉపయోగిస్తుంటారు. ధ్వజస్తంభం కింద కూర్మయంత్రాన్ని ప్రతిష్ఠిస్తారు. వైష్ణవాలయాల్లో పైన పతాకం లాగ మూడు వరుసల్లో జెండా ఎగురుతున్నట్లు ధ్వజస్తంభం ఉంటుంది. ఇలా మూడు భాగాలుగా ఉన్న వాటిని మేఖల అని అంటారు. చెక్కతో తయారు చేసిన ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగును వేస్తుంటారు. కొన్ని కొన్ని ఆలయాల్లో వెండి, బంగారుపు తొడుగులను వేస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే మానవదేహమే దేవాలయంగా పాదం నుంచి శిరస్సు వరకు వ్యాపించి నిటారుగా నిలిచి ఉన్న ధ్వజస్తంభం.ప్రదక్షిణలు చేసే సమయంలో మెల్లగా నడవాలి. అంతేతప్ప, వేగంగా పరుగెత్తినట్లు ప్రదక్షిణ చేయకూడదు. ప్రదక్షిణం చేసే సమయంలో చేతులు జోడించి నమస్కరిస్తూ ప్రదక్షిణ చేయవచ్చు. ప్రదక్షిణ చేస్తున్నప్పుడు, ఆయా దేవతలకు సంబంధించిన అష్టోత్తరనామాలను చెపుతూ ప్రదక్షిణ చేయడం మంచిది. అష్టోత్తరనామాలు తెలియనివారు పరమాత్మను ధ్యానిస్తూ, లేక ఆ స్వామినామాన్ని ఉచ్చరిస్తూ ప్రదక్షిణ చేయాలి. ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు, మనస్సు, ఆలోచనలు స్వామిపైనే కేంద్రీకరింపజేసుకోవాలి. సాధారణంగా మూడుసార్లు ప్రదక్షిణలు చేయడం ఆనవాయితీ. సాధారణంగా ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు చాలామంది మనసులు ప్రదక్షిణల సంఖ్యను లెక్కబెట్టుకోవడంలోనే నిమగ్నమై ఉంటుంటాయి. అలా చేస్తే ఫలితముండదు. ఒక పేపర్‌ను తీసుకుని దానిపై నంబర్స్ వేసుకుంటూ తిరిగితే ఇబ్బంది ఉండదు.ဝ

## శ్రీ కోటి మాతను జంటలు కలిసి ఎందుకు సందర్శించకూడదు?



హిమాచల్ ప్రదేశ్‌లోని శ్రీ కోటి మాత పేరుతో ప్రసిద్ధి గాంచిన అమ్మవారిని జంటలు ఎందుకు సందర్శించకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. పురాణాల ప్రకారం శివపార్వతులు తమ ఇద్దరు కుమారులైన గణేశుడు, కార్తికేయుడిని విశ్వాన్ని చుట్టి రావాలని కోరిన కథ తెలిసిందే. తల్లిదండ్రుల ఇద్దరి మాట విన్న కార్తికేయుడు వెంటనే తన వాహనంపై విశ్వ సందర్శనకు వెళ్లాడు. గణపతి మాత్రం తల్లిదండ్రుల చుట్టూ తిరిగి వారే తమ విశ్వమని చెప్పి తల్లిదండ్రులను సంతోషపరిచాడు. ఇప్పుడు ఈ ఆలయం వెనుక ఉన్న కథ కూడా కార్తికేయుడికి సంబంధించినదే.కార్తికేయుడు వివాహం చేసుకోకూడదని నిర్ణయించుకుని దానిని తల్లిదండ్రులకు చెప్పాడు. అయితే పార్వతీదేవి తన కొడుకు నిర్ణయంతో కలత చెందింది. అప్పుడు ఈ ప్రదేశంలో తనను సందర్శించడానికి వచ్చే భార్యాభర్తలు ఒకరినొకరు విడిపోతారని శపించిందట. అందుకే ఇక్కడ భార్యాభర్తలు పొరపాటున కూడా కలిసి పూజలు చేయడం కానీ.. అమ్మవారిని దర్శించుకోవడం కానీ చేయరట. అలాగని భార్యాభర్తలు ఇక్కడి అమ్మవారి దర్శనానికి రాకుండా అయితే ఉండరు. ఎక్కడెక్కడి నుంచో వచ్చి అమ్మవారిని విడివిడిగా దర్శించుకుని వెళతారు. ఈ ఆలయంలో సతీసమేతుడైన గణపతిని మనం ఇక్కడ చూడవచ్చు.

## 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి

**ములుగు ప్రతినిధి మే 30 (పీపుల్స్ న్యూస్):**శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..పరీక్షల నిర్వహణలోఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణ%శీ%లో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీఈఓ పాణి, డిఎంహెచ్ గోపాల్ రావు , ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



## గౌడ విద్యార్థులకు గోపా ప్రతిభ పురస్కార్ అవార్డులు

### -ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ

**వరంగల్ మే 30 (పీపుల్స్ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో గౌడ కుటుంబంలో పుట్టి..10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి..పేదరికంతో ఉన్నత చదువులకు దూరమయ్యే విద్యార్థులను గుర్తించి..ఆ విద్యార్థులను ఉన్నతమైన చదువులను చదివించి..సమాజ సేవకులుగా..ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంచుకొని..గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) హన్మకొండ, వరంగల్ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డులను జూన్ 1న హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ నందు నిర్వహిస్తున్నట్లు గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం హన్మకొండలోని రామ్ నగర్ లో గల ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆహ్వానం మేరకు ఆమె ఈ కార్యక్రమానికి హాజరవుతానని తెలిపినట్లు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తెలిపారు. అదేవిధంగా గురువారం వివాహ వార్షికోత్సవ వేడుకలను జరుపుకున్న మంత్రి కొండా సురేఖ-మురళీ దంపతులకు చిర్ర రాజు గౌడ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈనెల 1న నిర్వహించబోయే కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజులు హాజరవుతున్నట్లు చిర్ర రాజు గౌడ్ తెలిపారు కార్యక్రమంలో గోపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, బాబు గౌడ్, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## గుట్టు చప్పుడు కాకుండా టమాటా ట్రైల చాటూన్న అక్రమంగా పశువులను తరలిస్తున్న మూట గుట్టు రట్టు

**చిన్నబోయినపల్లి పోలీసుల ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద చౌకచక్యంగా పట్టుకున్న పోలీసులు.**
**ప్రత్యేక చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్**
**256 పశువుల ను రక్షించిన పోలీస్ యంత్రాంగం.**
**ఏటూర్ నాగారం.**





**ప్రతినిధి మే 30 (పీపుల్స్ న్యూస్):**గుట్టు చప్పుడు కాకుండా టమాటా ట్రైల చాటున్న అక్రమంగా పశువులను తరలిస్తున్న మూట గుట్టు రట్టు. చేసిన ఏటూరు నాగారం స్థానిక పోలీసులు.ఏటూర్ నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి పోలీసుల ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం చౌకచక్యంగా పోలీసులు. పట్టు కోవడం జరిగింది.ఏటూరు నాగారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోనీ ఏటూరు నాగారం. మంగపేట. వెంకటాపురం. ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో 256 మూగజీవాలు కబేలాలకు తరలిస్తుండగా వాటిని రక్షించి నిందితులపై కేసులను నమోదు చేసి. పశువులను భూపాలపల్లి జిల్లాలోని రాంపూర్ గోశాలకు తరలించడం జరిగిందనీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ తెలిపారు.ఈ రోజు 13 పశువులు. 4 ఆవులు అక్రమంగా తరలిస్తుండడంతో పట్టుకొని కేసు నమోదు చేసి గోశాలకు తరలించడం జరిగిందిఅన్నారు.ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రత్యేక చెక్ పోస్ట్ పనితీరు సిబ్బంది విధి నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. చెక్ పోస్ట్ సరిహద్దు దాటి ఎలాంటి అక్రమ రవాణా చేసిన ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘ పెట్టీ అక్రమాలకు చెక్ పెట్టడం జరుగుతుందని. ప్రతి వాహనం పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పంపించడం జరుగుతుందన్నారు.ఈమధ్య కాలంలో పోలీసుల కళ్ళుగప్పి గో అక్రమ రవాణా జోరుగా సాగుతోందనీ ప్రచారం జరగడం తో ప్రత్యేకంగా దృష్టి సారించిన పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై చర్ల కేంద్రంగా గో అక్రమ రవాణా జరుగుతూ హైదరాబాద్ కబేలాలకు మూగజీవాలను తరలించి గో మాఫియా ముఠా సొమ్ము చేసుకుంటుందని నమ్మదగిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన పోలీస్ యంత్రాంగం మూగ జీవాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు. పశువులఅక్రమ రవాణా. అక్రమ దందాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుకున్న మూగ జీవాలను భూపాలపల్లి జిల్లాలోనీ గోశాలకు తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ గారు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోలో ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా..? తెలుగు రాష్ట్రాల్లోని బెస్ట్ ప్లేస్ లు మీకోసం..!

తెలుగు రాష్ట్రాల్లో ఒంటరిగా తిరుగుతూ ప్రకృతిని ఆస్వాదిం చాలనుకునే వారికి ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి. విదేశాలకు వెళ్లకుండానే మనం ఇక్కడే అద్భుతమైన అనుభూతిని పొందవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో సోలో ట్రిప్ లకు అనువైన, ప్రత్యేకత కలిగిన కొన్ని ప్రశాంతమైన ప్రదేశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.మారేడుమల్లి అడవులు.. రాజమండ్రి దగ్గర ఉన్న ఈ దట్టమైన అడవిలో చిన్న చిన్న జలపాతాలు, ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణం ఉంటాయి. అడవి మార్గాల్లో నడవడం, ప్రకృతి శబ్దాల మధ్యన మనల్ని మనం మర్చిపోయేలా చేస్తుంది. నిస్సందేహంగా ఒంటరిగా వెళ్లే వారికి ఇది అద్భుతమైన అనుభవాన్ని ఇస్తుంది.విశాఖపట్నం జిల్లాలో ఉన్న అరకు లోయ ప్రకృతి అందాలతో మెరిసిపోతుంది. ఒంటరిగా విశ్రాంతి తీసుకోవాలనుకునే వారికి ఇది చాలా బాగా సరి పోతుంది. చుట్టూ పచ్చని కొండలు, కాఫీ తోటలు, చల్లటి వాతావరణం.. ఇవన్నీ కలిసి మనసుకు ప్రశాంతతను ఇచ్చే ప్రయాణాన్ని అందిస్తాయి.ఆంధ్రప్రదేశ్ లోని కాశ్మీర్ గా పేరొందిన లంబసింగి ఒంటరిగా ప్రశాంతతను అన్వేషించే ప్రయాణికులకు ఉత్తమ గమ్యస్థానం.మబ్బులు కమ్మిన చలిగాలులు,కొండల మధ్య విస్తరించిన సువాసనలతో నిండిన అడవులు,లంబసింగిని మరింత ఆహ్లాదకరంగా మారుస్తాయి. ప్రత్యేకంగా తెల్లవారుజామున అక్కడ కనిపించే మంచు, చల్లని వాతావరణం ఒక ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది.రాయలసీమలో ఉన్న గండికోట భారతదేశ గ్రాండ్ కెనియన్ గా ప్రసిద్ధి పొందింది. ఇక్కడ ఉన్న రాతి మండపాలు, లోయల మధ్య ప్రవ హించే నది, ట్రెక్కింగ్ మార్గాలు.. ఇవన్నీ కలిసి ఒక అద్భుతమైన ఒంటరి సాహసాన్ని అందిస్తాయి. సాహసాలను ఇష్టపడేవారికి ఇది ఒక కొత్త రకమైన ప్రయాణంగా అనిపిస్తుంది.ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న కుంతల జలపాతం తెలంగాణ రాష్ట్రం లోని ఎత్తైన జలపాతంగా గుర్తింపు పొందింది. ఇది చుట్టూ ఉండే పర్వతాలు, పచ్చని అడవులతో కలిసి ఒక ప్రశాంతతను కలిగించే ప్రదేశం. ఫోటోగ్రఫీ ఇష్టపడే వారికి, ఒంటరి ప్రకృతి ప్రేమికులకు ఇది మంచి ఎంపిక.తెలంగాణ ఊటీ అని పిలవబడే అనంతగిరి హిల్స్ లో ట్రెక్కింగ్ మార్గా లు, జలపాతాలు,పచ్చని చెట్ల మధ్య ఒక మాయల లోకం లాంటి వాతావరణం ఉంటుంది.ఇది నగర శబ్దం నుండి ప్రశాం తమైన విశ్రాంతిని కోరుకునే వారి కోసం ప్రత్యేకంగా ఉంటుంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ అడవి..దట్టమైన అడవులతో నిండిన సహజసౌందర్యాన్ని అందిస్తూ భిన్నమైన అనుభూతిని కలిగిస్తుంది.ఇక్కడి ప్రశాంత వాతావరణంలో క్యాంపింగ్,నదిలో బోటింగ్‌లాంటి ఆహ్లాదకరమైన కార్యకలాపాలను ఆస్వాదిం చవచ్చు.ఒంటరిగా ప్రకృతి అందాలను అనుభవించాలనుకునే వారికి ఇది మంచి ఆప్షన్.గోదావరి నదిలో ప్రయాణిస్తూ పాపికొండల అందాలను ఆస్వాదించవచ్చు.బోటు రైడ్‌తోపాటు పర్వతాల మధ్యన ప్రకృతి అందాలను చూడటం ఒంటరిగా ఆ ఆహ్లాదకర మైన క్షణాలను ఆస్వాదించడం చాలాప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది ఇది ఫోటోలకు కూడా మంచి బ్యాక్‌డ్రాప్‌ను అందిస్తుంది.

## మీ పిల్లలు మొబైల్ పోన్‌ని వదలడం లేదా.. ఈ చిట్కాలతో అలవాటుని వదిలించండి..

కర్ణుడు సహజ కవచ కుండలాలతో జన్మించినట్లు నేటి జనరేషన్ పిల్లలు సెల్ ఫోన్ తో పుడుతున్నారు. అమ్మ ఆకలి అనడం మానేసి సెల్ ఫోన్ అని అంటున్నారు. మొబైల్ ఫోన్ ప్రాణంలో ఒక భాగంగా మారిపోయింది. పెద్దలు మాత్రమే కాదు చిన్న చిన్న పిల్లలు సైతం మొబైల్ ఫోన్లకు బానిసలవుతున్నారు. ఇలా రోజంతా పిల్లలు మొబైల్ ఫోన్ చూస్తుంటే వారి దృష్టి బలహీనపడటమే కాదు మెదడు కూడా సరిగ్గా అభివృద్ధి చెందదు. కనుక ఈ రోజు పిల్లలకు సెల్ ఫోన్ అలవాటుని ఎలా వదిలించాలంటే..ప్రస్తుతం పిల్లలు మొబైల్ లేకుండా ఆహారం కూడా తినరు. మీరు వారి మొబైల్ ఫోన్ లాక్కుంటే ఏడవడం ప్రారంభిస్తారు. దీని వ్యసనం ఎంతగా పెరిగిందంటే పిల్లలు శారీరక శ్రమకు దూరమై చిన్న వయసులోనే వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్నిసార్లు వారు మొబైల్‌లో చిన్న పిల్లలు చూడకూడని విషయాలను చూడటం కూడా జరుగుతుంది. అప్పుడు శారీరక , మానసిక ఆరోగ్యాన్ని రెండింటినీ ప్రభావితం చేస్తుంది. మొబైల్ వ్యసనం కారణంగా కొంతమంది పిల్లలు ఊబకాయం బారిన పడుతున్నారని అనేక నివేదికలు వెల్లడించాయి. చిరాకు, ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలు చాలా చిన్న వయసులోనే మొదలవుతాయి. తరచుగా పిల్లలను ఫోన్ వ్యసనం నుంచి బయటకు రావాలనే ఉద్దేశ్యంతో తచుగా తల్లిదండ్రులు తమ పిల్లల్ని తిడతారు లేదా కొడతారు. అయితే ఈ పద్ధతి పూర్తిగా తప్పు.పిల్లల డిమాండ్లు నెరవేరినప్పుడు మొండిగా మారతారు. తాము పట్టుబడితే.. తమ డిమాండ్లు నెరవేరుతాయని పిల్లలకు తెలుసు. అందుకే పిల్లలు ఫోన్ అడిగినప్పుడు.. వెంటనే ఇస్తారు. దీని కారణంగా మొబైల్ వాడటం పిల్లల జీవనశైలిలో ఒక భాగమైపోతుంది. నెమ్మది నెమ్మదిగా ఈ అలవాటు మొబైల్ వాడడంలో వ్యసనంగా ఎప్పుడు మారుతుందో ఎవరికీ తెలియదు. కనుక పిల్లలను మొబైల్ వ్యసనం నుంచి ఎలా బయటపడేయాలో తెలుసుకుందాం. తల్లిదండ్రులు ఫోన్ వాడకాన్ని తగ్గించాలి. పిల్లలు చిన్నతనం నుంచే తన చుట్టూ ఉన్న వ్యక్తులను గమనించడం ద్వారా విషయాలు నేర్చుకుంటాడు. అటువంటి పరిస్థితిలో తల్లిదండ్రులు రోజంతా ఫోన్‌లో బిజీగా ఉంటే.. పిల్లల్లో కూడా ఉత్సుకత పెరుగుతుంది. తాను కూడా ఫోన్ ఉపయోగించాలని భావిస్తాడు.పిల్లలకు ఇలా వివరించండి పిల్లలు ఫోన్ అలవాటు మానేయాలనుకుంటే.. ఫోన్ వాడటం వలన ఎలా ఆరోగ్యానికి హానికరమో ప్రేమగా వివరించండి.ఈ అలవాటు వలన పిల్లలు భవిష్యత్‌లో ఎదుర్కోవాల్సిన సమస్యలను గురించి వివరించండి. అంతేకాని పిల్లలని ఇది చేయవద్దు అంటూ.. తిట్టడం లేదా కొట్టడం చేస్తే.. అప్పుడు పిల్లలు మరింత మొండిగా మారి అదే పనులు మళ్లీ మళ్లీ చేస్తాడు.నచ్చిన పనులు చెప్పండి పిల్లలు అడుగుతున్నాడని ఫోన్ ఇచ్చే బదులు.. వారితో ఆడుకోండి.

# రైతులకు నష్టం కలిగించే విత్తనాలపై నిఘా



## ఎరువులు, విత్తనాల దుకాణాల్లో రికార్డు తనిఖీలు

**పాలేరు / ఖమ్మం/ మే30( పీపుల్స్ న్యూస్ )**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ విత్తనాలపై కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఇటీవలే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించి, జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతోంది. అధిక ధరలకు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. రైతుల భద్రత కోసం నాణ్యమైన విత్తన సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో బాగంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి యం.రాధ స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ పి. సంతోష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విత్తనాల సరఫరా చేస్తున్న డీలర్లను ఆహ్వానించి, నకిలీ విత్తనాల పరిణామాలు, చట్టపరమైన చర్యల గురించి సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. మీరే నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషించాలి. చట్టబద్ధమైన కంపెనీల నుండి సరఫరా చేసేందుకు కట్టుబడి ఉండాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష సహా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది,అని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టుతోందని, డీలర్ల సహకారం ఎంతో అవసరమని అన్నారు. విత్తనాల సరఫరాలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.లైసెన్సు రికార్డులు, స్టాక్ వివరాలు, అమ్మకాల బిల్లులను పరిశీలించింది. తనిఖీల్లో పలువురు దుకాణదారులకు నిబంధనల ఉల్లంఘనలపై హెచ్చరికలు జారీ చేశారు. నకిలీ విత్తనాల విక్రయానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతోనే ఈ చర్యలు చేపట్టామని వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ అధికారులు పలు సూచనలు చేశారు. అధికారికంగా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఏ విత్తనమైనా కొనుగోలు చేసిన వెంటనే బిల్ తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల వలన రైతులకి పంట నష్టాలు వాటిల్లే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

# చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి



## ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద్, అరికెపూడి గాంధీ లు

**కుత్బుల్లాపూర్, మే 30, (పీపుల్స్ న్యూస్) :** ప్రగతి నగర్ నుండి వచ్చే మురికి నీటిని అంబీర్ చెరువులో కలవకుండా డైవర్షన్ చేసి శంషిగూడ ఔట్ లెట్ లో కలిపి చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని బి.ఆర్.ఎస్. పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ లు అన్నారు. శుక్రవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లోని అంబీర్ చెరువును అభివృద్ధి , పరిరక్షణ పనులపై సమీక్ష కోసం బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద్ , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సంబంధిత శాఖా అధికారులు , స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. రానున్న వర్షాకాలం లోపే నిర్మాణం పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రూ.90 లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళికను త్వరగా చేపట్టాలన్నారు. చెరువు నీటి నిల్వ సామర్థ్యం, శుభ్రత, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం తరఫున అవసరమైన నిధులు, అనుమతుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి.ఈ.ఈ. నరేంద్ర, ఏ.ఈ.ఈ. లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత ప్రకాష్, శిల్పా , స్థానికులు పాల్గొన్నారు.

# టీజేయు నూతన కార్యాలయం ప్రారంభం



**కుత్బుల్లాపూర్, మే 30, (పీపుల్స్ న్యూస్ ) :** గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీవెన్ ఎనక్లేవ్ కాలనీలో పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తున్న తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (టీజేయు), నూతన కార్యాలయాన్ని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజేయు ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ఇది కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ నూతన కార్యాలయం నియోజకవర్గ జర్నలిస్టులకు ఒక కేంద్రబిందువుగా, సమాచార మార్పిడికి, సమస్యల పరిష్కారానికి , కార్యకలాపాల సక్రమ నిర్వహణకు ఎంతో ఉపయోగపడనుందన్నారు. ఈ కార్యాలయం జర్నలిస్టుల మద్దతుకు, యూనియన్ కార్యకలాపాలకు, సమావేశాలకు, సమావేశ స్థలంగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పరా ప్రసాద్ రావు, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ వి. సత్యం గౌడ్,ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు పెద్దాపురం నర్సింహా, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి భరత్ కుమార్ శర్మ, కార్యదర్శి బింగి స్వామి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి. రామకృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఎంఎన్. చారి, కిషోర్ చారి, సూర్య, రాము, కోటేశ్వర్ రావు, మహేష్, పర్వేజ్, రమేష్, వెంకటేష్,రజని, నాగమణి, స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే



## రాష్ట్ర చైర్మన్ గా అన్వోజు వెంకటేష్



**హైదరాబాద్, మే 30, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడి పాడి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అనూవొజు వెంకటేష్ అన్నారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత స్టాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ ధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని, కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, తెలంగాణ లొ కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలుపుకోని, నిరుద్యోగుల



జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న,ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా



నకరికంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోంద్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిలుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్,సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు, కోల వెంకట్,సన్నీ సందీప్,సంయుక్త కార్యదర్శిలుగా గుడాల సత్యనారాయణ, పందిరి సైదులు, సిద్దిపేట శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిలుగా మోతె రమేష్,గంగాధర్ నాయక్,పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికా రులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అమ్రాస్ చిట్టిబాబు, డోంగ్రి సంతోష్,గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులను ఎన్నుకొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ బాల మురుగన్ కుమారస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, మే 30, (పీపుల్స్ న్యూస్ ) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ లో తమిళయన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ బాల మురుగన్ కుమారస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళ నాధ్యం, విగ్నేశ్వరా పూజ, గణపతి హెూమం, రుద్ర హెూమం, అస్త్ర హెూమం తో పాటు శివ నాగ దేవతుల విగ్రహ ప్రతిష్టపన తదితర పూజ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోశ్చరణలతో నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ లు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తమిళయన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. కొటస్వామి, వైస్ ప్రెసిడెంట్ ఆర్.గణేశన్, జనరల్ సెక్రటరీ కె. చిన్న స్వామి,ట్రెజరర్ టి.భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఎస్ ఆనందం , తమిళయన్స్ అసోసియేషన్ తో పాటు రాజకీయ నాయకులు, సుభాష్ నగర్ డివిజన్ ముఖ్య నాయకులు , ప్రముఖులు , స్థానికులు మహిళలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వానికి భారీ నష్టం.! ?

## మహదేవ్ పురం ఫేజ్ 3 - అనుమతి G+2, నిర్మాణం G+4.



**కుత్బుల్లాపూర్ : మే 30 (పీపుల్స్ న్యూస్)** మహదేవపురం లో అక్రమ నిర్మాణాలు పరంపర కొనసా గుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజల విమర్శలు గుప్పిస్తున్నారు. ప్లాట్ నెంబర్ W 21 మహదేవపురం రెసిడెన్షియల్ ఫేస్ -3 లో కొనసాగుతున్న నిర్మాణానికి పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల నుండి G+2 అనుమతి తీసుకున్న యజమాని తదుపరి G+4 నిర్మాణం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన మహదేవపురంలో అక్రమ కట్టడాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయనడానికి ఇలాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.

### ఒకరిని చూసి మరొకరు అక్రమ నిర్మాణం.!

గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని ఒకరును చూసి మరొకరు అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. అసలు అధికారులు మొదట్లోనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ఉంటే నేడు ఇంత విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరిగే అవకాశం ఉండేది కాదని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే కొన్ని అక్రమ నిర్మాణాలు దగ్గర నిర్మాణ యజమానులతో పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు కుమ్మక్క అవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంతోనే అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### అక్రమ నిర్మాణాల వలన ప్రభుత్వ ఆదాయానికి గండి.!

ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే శాఖలలో జిహెచ్ ఎంసి సింహ భాగంలో ఉంటుంది. కానీ నేడు జిహెచ్ ఎంసి రాబట్టే ఆదాయం రోజురోజుకు తగ్గుతున్నట్లు తెలుస్తోంది. ప్రజల వద్ద నుండి వివిధ పనుల ద్వారా సేకరించే పన్నులు నానాటికి తగ్గడం ప్రభుత్వ ఆదాయానికి భారీ ఘండిపడుతుంది. కొందరు నిర్మాణదారులు నామమాత్రపు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని ఆపై అనుమతులుకు మించి నిర్మాణాలు చేస్తున్నారు. ఇవే కాకుండా మరికొందరు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని పూర్తిగా కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారు. ఇలాంటి కారణాలతోనే ప్రభుత్వానికి భారీగా నష్టం కలుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే గనక అంతస్తులకు టిడిఆర్లు వసూలు చేస్తే ప్రభుత్వానికి భారీ మొత్తంలో రాబడి సమకూరేది. కానీ కొందరు ప్రభుత్వ అధికారులు అక్రమ సంపాదనకు అలవాటు పడటంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం వారి జేబుల్లోకి వెలుతోంది. అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అక్రమ నిర్మాణాలకు చర్యలు తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులుగా మంచి పేరు తెచ్చుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శనివారం, మే 31, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
6

# ప్లాట్ నెంబర్ 85లో
# అక్రమ నిర్మాణం.!

## - G+2 అనుమతితో G+3 నిర్మాణం.! - గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ గా నిర్మాణం!

**కుత్బుల్లాపూర్ : మే 30 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని బాలాజీ లేఔట్ ప్లాట్ నెంబర్ 85లో అక్రమ నిర్మాణం జరుగుతుంది. సదరు నిర్మాణదారుడు రాజుల రామారం పట్టణ ప్రణాళిక విభాగం నుండి జీ G+2 నిర్మాణానికి అనుమతి తీసుకొని, ఆపై అదనంగా మరో అంతస్తు నిర్మాణంతోపాటు గ్రౌండ్ ఫ్లోర్ పూర్తిస్థాయిలో కమర్షియల్ స్పేస్ గా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పై అనేక ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు గచ్చిగా జరుగుతున్న బాలాజీ లేఔట్ లో అధికారులు పర్యవేక్షణ లోపమా.. లేక లంచాల మత్తులో ఉన్నారా ఉన్నారా అని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే వారి ప్రతిష్ట పెరిగేదని ప్రజలు పేర్కొంటున్నారు. అలాకాకుండా కేవలం అక్రమ నిర్మాణానికి పర్యవేక్షణ లేక అందినంతవరకు ముడుపులు తీసుకొని మౌన మంత్రం వాయిస్తున్నట్లు తెలుస్తోంది.





### ప్రభుత్వానికి భారీ నష్టం !

గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూ ఉన్నాయి. అయితే ఇలా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు కొనసాగడం వలన ప్రభుత్వ ఆర్థిక ఖజానాకు భారీ గండి పడుతోందని విశ్లేషకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎందుకంటే చాలామంది బిల్డర్లు, యజమానులు పట్టణ ప్రణాళిక విభాగం నుండి నామమాత్రపు అనుమతులు తీసుకొని ఆ తర్వాత కమర్షియల్ స్పేస్ గా నిర్మాణాలు చేస్తున్నారు. వాస్తవానికి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ స్పేస్ గా నిర్మాణం చేస్తుంటే అట్టి నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ సదరు అధికారులు మాత్రం తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

### అధికారులు ప్రయత్నిస్తే కట్టడి చేయొచ్చు..!

సర్కిల్ 26 గాజులరామారం పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పెద్దగా సీరియస్ గా తీసుకుంటున్నట్లు ఎక్కడ కనిపించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగే ప్రాంతాలను




గుర్తించి నిర్మాణదారులకు, భవన నిర్మాణ బిల్డర్లకు ఒకటికి రెండు మార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం వలన అక్రమ నిర్మాణాలు తగ్గే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. గాజులరామారంలోనే పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు భావించి ఒక నెలరోజుల పాటు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే మున్ముందు అక్రమ నిర్మాణాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు . ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగం అధికారంలో బాలాజీ లేఔట్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడంతో పాటు, అలాంటి అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

# భూభారతి సదస్సులు నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి కలెక్టర్ బీఎం సంతోష్

**జోగులాంబ గద్వాల :** జూన్ 3 నుంచి 20 వరకు జరిగే భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహసీలార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలకు అవగాహన సదస్సు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్వోఆర్ మార్పులు- చేర్పులు, వారసత్వ




భూములు, సాదా బైనామాలు, ఓఆర్సీ వంటి సేవలు సులభతరం అవుతుందని వివరించారు. జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు. జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి, ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ డీజీపీ

**తిరుమల :** ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం తిరుమలలో( %ఱఅతీబఋఖ్రీఖ% ) వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం వద్ద అర్చకులు, అధికారులు డీజీపీకి స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీ వారి ప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు , లామినేటెడ్ లామినేటెడ్ ఫోటోను అందజేశారు. ఆలయ వేదపండితులు రంగనాయకుల మండపంలో ఆయనకు వేదాశ్వీరచనం చేశారు. ఆయన వెంట సీవీఎస్వో వి. హర్షవర్ధన్ రాజు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు హాజరయ్యారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ



కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లునిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 69,019 మంది భక్తులు దర్శించుకోగా 37,774 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.42 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు

# కొత్తగూడెం పోలీసుల ఎదుట 17 మంది మావోయిస్టులు లొంగుబాటు

### వారిలో ఆరుగురు మహిళలు వివరాలు వెల్లడించిన భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం ప్రగతి మైదాన్ 30, మే :** మావోయిస్టు పార్టీకి చెందిన 17 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకులు, సభ్యులు వరుసగా లొంగుబాటు మార్గాన్ని ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగానే జిల్లా పోలీసుల ఎదుట ఆరుగురు మహిళా సభ్యులతో సహా 17 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు చెప్పారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు పార్టీ



సభ్యులు, 11 మంది మిలీషియా సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 282 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోయినట్లు వివరించారు. వారిలో ఒక డీవీసీఎం, 13 మంది ఏరియా కమిటీ/ పీపీసీ సభ్యులు, 32 మంది పార్టీ సభ్యులు, 105 మంది మిలీషియా సభ్యులు, 33 మంది ఆర్పీసీ సభ్యులు, 47 మంది డీఏకేఎంఎస్/ కేఏఎంఎస్, 30 మంది చైతన్య నాట్యమండలి, 21 మంది గ్రామ రక్షక దళ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. ఇటీవల ములుగు జిల్లా పోలీసులు 20 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 12 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా మావోయిస్టులంతా అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం మావోయిస్టులకు ప్రోత్సాహక నగదు చెక్కులను ఎస్పీ అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) గోపతి నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, 141వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ప్రీతా, 81వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రవిశర్మ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ (ఆపరేషన్స్) రవి పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు.. నాన్ బెయిలెబుల్ కేసులు : డీసీపీవో హెచ్చరికలు

**పెంచికల్ పేట్ :** బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో బుర్ల మహేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చెడ్వాయి కొత్తగూడెం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు గ్రామాన్ని సందర్శించి బంధువులు, కుటుంబ సభ్యులు,కుల పెద్దలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్ల ఎదురయ్యే నష్టాలను, కేసుల ద్వారా ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల



జైలు శిక్ష ,లక్ష రూపాయల జరిమానా విధిస్తున్నామని వెల్లడించారు. అంతేగాకుండా నాన్‌బెయిలెబుల్ కేసులను నమోదు చేస్తామని తెలిపారు. 2030 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన బాల్య వివాహ రహిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన వివరించారు. క్వడైనా బాల్య వివాహాలు జరిగినట్లు దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 , 112 లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ రవళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హసీనా, కానిస్టేబుల్ సురేష్, సాయిలత పాల్గొన్నారు.

# చిరువ్యాపారులపై కాంగ్రెస్ ప్రతాపం.. మండిపడ్డ దాస్యం వినయ్‌భాస్కర్

**హనుమకొండ చౌరస్తా, మే 30:** కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ కురిపిస్తూ, పేదలపై ప్రతాపం చూపుతోందని, కూరగాయలు అమ్మేవారి జీవితాలను కూల్చుతున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మండిపడ్డారు. హనుమకొండ రస్తా వద్ద ఉన్న చిరువ్యాపారుల సముదాయాలను మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించిన నేపథ్యంలో వారిని ఆయన శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా బాధితులు 15 ఏండ్లుగా రస్తాలో చిన్నచిన్న వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నామని, ఇటీవల పోలీస్, మున్సిపల్ అధికారులు తమ పొట్ట కొట్టారని, వ్యాపార సముదాయాలను కూల్చారని కన్నీటి పర్యంతవయ్యారు. తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ప్రేమ లేదని, తమ జీవితాలను ఆగం చేసిందని వాపోయారు. పిండి రమేష్ అనే చిరువ్యాపారి జీవితం ఆగమైందని, జీవనోపాధి కోల్పోయామని ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్నారని బాధిత కుటుంబం వినయ్‌భాస్కర్‌కి తెలిపారు. మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. మరో మహిళ అప్పులు తెచ్చి చిన్న వ్యాపారం చేస్తుంటే కూల్చివేతల కారణంగా అప్పుల పాలమయాృమని ఆవేదన చెందారు. అనంతరం దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాల రాస్తే ఊరుకోమని, కార్మికులకు అండగా ఉద్యమిస్తామన్నారు. చిరువ్యాపారుల



జీవితాలతో చెలగాటాలొద్దన్నారు. రస్తా చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి నష్టపరిహారం అందించాలని, రస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలని వినయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ కురిపిస్తూ, పేదలపై ప్రతాపం చూపుతోందని, కూరగాయలు అమ్మేవారి జీవితాలను కూల్చుతున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మండిపడ్డారు. కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యులు, మున్సిపల్ మేయర్ కాజీపేట నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చిరువ్యాపారుల సముదాయాలను ధ్వంసం చేస్తున్నారని, వారి జీవితాల ను ఛిద్రం చేస్తున్నారని మండిపడ్డారు. 2014 చిరువ్యాపారుల చట్టం ఉన్నా చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని, చట్టాలపై అవగాహనలేని ప్రభుత్వం పేదల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు. మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్ని వెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీజెండా వారికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం భార త రాష్ట్ర స మితి పార్టీ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ల బృందం బాధితులతో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించి చిరువ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి పులి రజినీకాంత్, 4వ డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్‌కుమార్, 5వ డివిజన్ అధ్యక్షుడు బొల్లపెల్లి చందర్, చింతాకుల ప్రభాకర్, పేర్ల మనోహర్‌రావు, ఖలీల్ ఉన్నారు.

## తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు”

**హైదరాబాద్** రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది. 30 నుంచి 40 కిలోమీట్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. జూన్ రెండో తేదీన రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన



తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. మరోవైపు వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారిందని వాతావరణశాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే. బాలాసోర్‌కు 180కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన వాయుగుండం.. పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌ల మధ్య తీరం దాటనున్నదని తెలిపింది. ఈ వాయుగుండం తుపానుగా మారే అవకాశం కూడా ఉన్నదని హెచ్చరించింది

## పొలం దున్నుతూ అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్ వ్యక్తి మృతి

**మల్లాపూర్ :** పొలం దున్నుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బావిలో పడి ఒకరు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం శివారులో పెద్దులు అనే ట్రాక్టర్ డ్రైవర్ వ్యవసాయ పొలంలో దున్నుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి బావిలోని నీటిలో మునిగి మృతి చెందాడు. సంఘటనా



స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీపీఐ మునుగోడు మండల కార్యదర్శిగా చాపల శీను

**మునుగోడు, మే 30 :** భారత కమ్యూనిస్టు పార్టీ మునుగోడు మండల 15వ మహాసభ సింగారం గ్రామంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మండలంలోని వివిధ సమస్యలపై చర్చించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన చాపల శ్రీను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజా రామచంద్రం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు చాపల శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు. తన ఎన్నికకు



సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన శాయశక్తులాకృషిచేస్తానని చాపలశీను తెలిపారు.


## పవర్‌లూమ్ కార్మికుడికి చేయూత

**నల్లగొండ రూరల్, మే 30 :** పవర్‌లూమ్ కార్మికుడు అనుమాల శ్రీనివాస్ బ్రతుకుదెరువు కోసం సిరిసిల్ల నుండి పద్మనగర్ నల్లగొండకు వచ్చాడు. ఇక్కడ కూడా పవర్‌లూమ్ కార్మికుడిగా పనిచేశాడు. కాగా పక్షవాతంతో అనారోగ్యం పాలయ్యాడు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాడు. ఇతనికి పక్షవాతంకు సంబంధించిన మందులు నల్లగొండ జిల్లా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ మూడు నెలలకు సరిపోను మందులు రూ.10,500 ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, ఉపాధ్యక్షుడు గంజి రామలింగం,



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు పున్న రమేశ్, వనం చంద్రశేఖర్, మూడా వేణు పాల్గొన్నారు.

## కంపచెట్లకు నిలయంగా క్రీడా ప్రాంగణాలు



**త్రిపురారం, మే 30 :** గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలన్న ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు అవి అలంకార ప్రాయంగా మారి కంప చెట్లు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు లేక, కంపచెట్లతో విలవిల్లాడిపోతున్నాయి. త్రిపురారం మండలంలోని బొర్రాయిపాలెం క్రీడా ప్రాంగణం దుస్థితి ఇదే విధంగా ఉంది. వీటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో వేసవికాలంలో యువత ఆటలు ఆడుకునేందుకు పొలాలను ఆశ్రయిస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు అణువుగా లేకపోవడంతో యువత పొలం గట్లపైన ఆటలాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలన్న ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు అవి అలంకార ప్రాయంగా మారి కంప చెట్లు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ఉన్న అన్ని క్రీడా ప్రాంగణాలను పరిశుభ్రం చేసి యువత ఆటలాడుకునేందుకు వీలుగా వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. గ్రామాల్లోనూ ఆరోగ్య స్పృహ పెరిగినందున క్రీడా ప్రాంగణాలు పరిశుభ్రం చేసి వాకింగ్ ట్రాక్, కబడ్డీ, లాంగ్‌జంప్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రజలు, యువత కోరుతున్నారు.

# బహదూర్ పల్లి లో అక్రమ నిర్మాణం.!


**- అనుమతి లేని సెల్లార్..**
**- ఆపై అనుమతులకు మించి నిర్మాణం.!**
**- పట్టించుకోని అధికారులు.!**

**కుత్బుల్లాపూర్ : మే 30 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే అధికారులే లేరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న ధాఖలాలు మచ్చుక కైనా కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బహదూర్ పల్లి






సర్వేనెంబర్ 112 లో ఓ ప్రబుద్ధుడు అనుమతులకు మించి అక్రమ నిర్మాణం చేస్తున్నారు. అధికారుల నుండి G+2 నిర్మాణం కోసం అనుమతి తీసుకుని, భారీ సెల్లార్ తో పాటు, G+4 నిర్మిస్తున్నారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.



OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To,

Sri. G.SRINIVAS KUMAR
S/o LATE G.SRIRAMULU
6-1-284/3, PADMARAO NAGAR,
SECUNDERABAD, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 314791/DUND/0486/2023 |
| Date | 03-08-2023 |

Sir/Madam,

Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 156.68 Sq.Mtrs (187.39 Sq.Yds) consisting of Stilt for Parking + 2 Upper Floor situated at Plot No: Open Plot, Locality: BAHADURPALLY, Survey No: 112, Bahadurpally(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg

Ref:
1. Your Application No:314791/DUND/0486/2023 dated: 03-08-2023
2. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri G.SRINIVAS KUMAR |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | Open Plot |
| 2 | Survey No | 112 |
| 3 | LRS APPLIED IN 2019-2020 | M/DUND/007028/2020 |
| 4 | Street | N/A |
| 5 | Village Name | Bahadurpally |
| 6 | Locality | BAHADURPALLY |
| 7 | Mandal Name | Dundigal-Gandimaisamma |

**సెల్లార్ నిర్మాణం కనపడటం లేదా..!**

సదురు నిర్మాణదారుడు ఎలాంటి అనుమతి లేకుండా సెల్లారును ఏర్పాటు చేయడం అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సెల్లార్ల వలన అనేక ప్రాంతాలలో ప్రమాదాలు జరిగినప్పటికీ వాటిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఎందుకు అక్రమ సెల్లార్లపై చర్యలు తీసుకోవడంలేదని స్థానిక ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హుటాహుటిన సరిదిద్దుకొనేందుకు హడావిడి చేసే అధికారులు ముందస్తు చర్యలుగా ప్రమాదాలకు కారణమయ్యే వాటిని గుర్తించే నిర్మాణదారులకు నోటీసులు అందజేస్తే ప్రభుత్వ ఉద్యోగులుగా వారి బాధ్యత అత్యంత పారదర్శకంగా ఉండే అవకాశం ఉందని వారు గుర్తు చేస్తున్నారు. అలాకాకుండా అక్రమ సంపాదనకు అలవాటు పడి అడ్డగోలు సలహాలను నిర్మాణదారులకు ఇస్తూ ప్రత్యక్షంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం సరికాదని అధికారులను ప్రజల హెచ్చరిస్తున్నారు.

**అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండేనా..?**

పారదర్శకంగా అధికారులు పనితీరు ఉంటే అక్రమ నిర్మాణాలు సంఖ్య తగ్గుముఖం పట్టేదని ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే బహదూర్ పల్లి లో జరుగుతున్న అక్రమ నిర్మాణం వెనుక అధికారులు హస్తాలు ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు మున్సిపాలిటీ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని చర్చ ప్రజల్లో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం కేవలం వారి ఇష్టానుసారంగానే వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పారదర్శకంగా పనిచేయాల్సిన అధికారు లే... కొందరు అక్రమ నిర్మాణాదారులకు మద్దతు గా నిలుస్తూ.. మరికొందరు అక్రమ నిర్మాణదా రులకు అడ్డంకులు చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ కారణంతోనే దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారులపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఒకవైపు వేతనాలు తీసు కుంటూ కూడా ఇలా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడం వారి వ్యక్తిగత ప్రతిష్టతను దిగజా రుస్తుందని ప్రజల పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

### కరెంట్ షాక్ తో యువకుడు మృతి దిక్కు తోచని స్థితిలో కుటుంబం

## కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం డిమాండ్



**అనంతపురం 30** పుట్లూరు మండలం సాలివేముల గ్రామానికి చెందినటువంటి రాజ కుల్లాయప్ప (26)సం:అనే వ్యక్తి కరెంటు షాక్ గురి కావడం జరిగింది విషయం తెలుసుకున్న సిపిఎం పుట్లూరు మండల కార్యదర్శి సూరి కమిటీతో కలిసి రాజకుల్లాయప్ప పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ తరఫున ప్రగాఢ సంతాపం తెలియజేస్సారు ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూతను తోట పని బేల్దారి పని చేసుకుని జీవనం సాగించేవాడని ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి కూలి పనులకు పోతూ కుటుంబాన్ని పోషించేవాడని రాజ కుల్లాయప్ప తండ్రి గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయాడని చెల్లెలు వికలాంగురాలని రాజ కుల్లాయప్ప తల్లి ఏ పని చేయలేక ఇంటి వద్దనే ఉంటుందని రాజకుల్లాయప్ప ఒ క్కడే కుటుంబాన్ని పోషిస్తుండేవాడని కొడుకు చనిపోవడంతో కుటుంబం దిక్కులేని పరిస్థితుల్లో ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సూరి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘ కార్యదర్శి జి వెంకట చౌదరి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి పెద్దయ్య కెవిపిఎస్ నాగభూషణ్ బి భాస్కర్ రెడ్డి జే పెద్దయ్య తదితరులు పాల్గొని ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది

## ఈరోజు నియోజకవర్గంలోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే



**ఆదోని :** పట్టణంలో రెడ్డి భవనం నందు ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం ఎ.గోనేహాళ్ గ్రామనికిలి చెందిన మల్లికార్జునబిరెడ్డిబిగారి కుమారుడు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఆలూరు MLA బుసినే విరుపాక్షి గారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి మాల్లికార్జునాబిరెడ్డిబిగారు, శ్రీదర్ రెడ్డి గారు సర్పంచ్ అనిల్ రెడ్డి గారు మండల కన్వీనర్, జడ్పీటీసీ, కో కన్వీనర్, వైస్ ఎంపీపీ, సర్పంచ్ లు,ఎంపీటీసీ, పార్టీ అనుబంధం సభ్యులు, సర్పంచ్, ఎంపిటిసి,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, BVR అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబం పాల్గొన్నారు

## ప్రతాప్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బహుజన యువజన రాష్ట్ర అధ్యక్షులు



**అనంతపురం 30** నిన్నటి రోజున కనగానపల్లి మండలం చంద్రచెర్ల గ్రామ మలుపు వద్ద యాక్సిడెంట్ కు గురై మరణించిన ప్రతాప్ పార్థివ దేహానికి బహుజన యువజన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నివాళులర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంపల్లి క్రాస్ వద్ద నుండి చంద్రచర్ల రోడ్డు వరకు గతంలో ఎంతోమంది ఎన్నో యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి డివైడర్ తొలగించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తక్షణమే ఈ యాక్సిడెంట్లు నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు 2025



**నంద్యాల:**రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో రెన్యువల్ చేసిన అక్రిడేషన్ కాల పరిమితి మే 31వ తేదీ నాటికి ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు

## డివిజన్ల అభివృద్ధికి కృషి

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- రూ.93 లక్షల యూజిడి పనులకు శంకుస్థాపన**



**పటాన్ చెరు** :జీహెచ్ ఎంసీ పరిధిలోని రామ చంద్రాపురం, భారతీనగర్, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పన కు ప్రణాళి కాబద్ధంగా నిధులు కేటాయిస్తు న్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ, చైతన్య నగర్ కాలనీలలో 93 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ల పరిధిలో నూతన అంతర్గత రహదారులు, యుజిడీల నిర్మాణ పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**కర్నూలు జిల్లా :** నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగిం చడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు.ఈ



సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించు కోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయన్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపేన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సచివాలయం ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు హెచ్చరిక

**అనంతపురం : 30:**అనంతపురం సచివాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగస్తులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎల్లన్న రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ ని కలవడం జరిగింది. నాలుగు జిల్లాల పరిధిలో అనంతపూర్ కర్నూల్ కడప చిత్తూర్ పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగుల సమస్యల మీద మాట్లాడడం జరిగింది. సర్వేలు పేరుతో తీవ్ర వేధింపుల వల్ల ఉద్యోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నరు. ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు ప్రభుత్వం కల్పించిన రెస్ట్ అవర్స్ లో కూడా హౌస్ సర్వేలు



ప్లాస్టిక్ రైడింగ్ లు ఆఫీస్ మీటింగ్ లు టెలికాన్ఫరెన్స్ లు వీడియో కాన్ఫరెన్స్ లు, పేరుతో రోజుకు 12 గంటలు బలవంతంగా బెదిరించి పని చేయించడం వల్ల గత 4 నెలలుగా తీవ్ర అనారోగ్య సమస్యలకు అవుతున్నారు, మహిళ ఉద్యోగులు నరకయాతన పడుతున్నారు. అనంతపురం కమిషనర్ బాలస్వామి సెలవు చీటీ ముఖానికి కొట్టి కలెక్టర్ నీ ఆడుకో పో అంటూ వేధింపులకు గురి చేస్తున్నాడని చాలామందికి ఈ యల్ శాలరీలు స్టడీ లీవులు ఇంక్రిమెంట్లు యన్ ఓ సి లు 5 నెలలుగా పెండింగ్లో ఉన్న పట్టించుకోవడం లేదని సచివాలయం ఉద్యోగులకు ప్లాస్టిక్ రైడింగ్ పేరుతో రోజుకి 20,000 వసూలు చేయాలని టార్గెట్ రీచ్ కాలేనీ వాళ్ళకి శోకస్ నోటీసులు సస్పెండ్లు పేరుతో బెదిరించడం సమంజసం కాదు.అనంతపురం జిల్లా సచివాలయం ఉద్యోగులను కడప జిల్లాలో ప్రాపర్టీ టాక్స్ సర్వేలు రికవరీ కోసం అనంతపురం సచివాలయం ఉద్యోగులను వేయడం భావ్యం కాదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రామాంజనేయులు ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి మైనార్టీ సెల్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీలపై దాడులు అమానుషం

**బీసీలపై దాడులు.. ఆగేది ఎప్పుడు.?**
**స్టేజి ఎక్కితే బీసీల పార్టీ స్టేజి దిగితే బీసీల పైనే దాడుల బాబు గారు..**
**వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్..**

**లిరాయచోటి మే 30:**ఆంధ్ర రాష్ట్రంలో బీసీలపై నిత్యం దాడులు బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పుకొని బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలపైనే దాడులు చేయడం అమానుషం అని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. రాయచోటి జిల్లా పార్టీ కార్యాలయంలో శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ రాయచోటి సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం మాజీ ఎంపీటీసీ శివయ్య పై వారి భార్య వెంకట రవణమ్మ పై దాడి అమానుషం తెలుగుదేశం ప్రభుత్వం రావడానికి ముఖ్యం బీసీల ఓట్లు బీసీల ఓట్లతో గద్దెనెక్కి తిరిగి బీసీలపైనే దాడులు చేస్తున్నారు రాష్ట్ర మొత్తం మీద ఎక్కువ శాతం బీసీల పైన దాడులు జరుగుతున్నాయి. చంద్రబాబు నాయుడు గారు స్టేజి ఎక్కితే బీసీల పార్టీ అని చెప్పి వుదలగొడతారు స్టేజి దిగుతానే బీసీలపైనే దాడులు చేయిస్తారు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ శివయ్య వారే భార్య వెంకటరమణమ్మ పై దాడి చేయడం నీచమైన చర్య కోర్టులో ఉన్న భూమిపై నిర్మాణాలు చేపడుతున్నారని అడగడానికి వెళ్లిన శివయ్య వారి భార్యపై అక్కడున్న అల్లరి ముఖాలు దాడులు



చేశారు పల్లెల్లో గ్రూపు రాజకీయాలు చేస్తూ ఒక వర్గాన్ని రెచ్చగొడుతూ దాడులు చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కక్షలు కార్పన్యాలు పెరిగి ఫ్యాక్షన్ కు దారి తీస్తాయి నాయకుల మెప్పుల కోసం ప్రజలను రెచ్చగొట్టి వారి మధ్య విద్దేశాలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తు నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. మాజీ ఎంపీటీసీ శివయ్య వారి కుటుంబం మొదటి నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి విధేయులు అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టినప్పుడు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాడు పార్టీకి విధేయుడుగా పని చేసినందుకు తెలుగుదేశం పార్టీ వాళ్లు కక్ష పెంచుకొని శివయ్య వారి భార్య పైన దాడి చేయించారు. తెలుగుదేశం నాయకులు ఇకనైనా ఉన్నత విలువలతో రాజకీయాలు చేస్తే బాగా ఉంటుంది పేద ప్రజల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొట్టి వర్గాలు తయారుచేసి రాజకీయాలు చేయడమనేది చాలా బాధాకరం



నైతిక విలువలతో రాజకీయాలు చేస్తే చాలా బాగుంటుంది. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు 2009 నుంచి రాయచోటిని 2024 వరకు ప్రశాం తంగా ఉంచారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినలనుంచి రాయచోటి నియోజ కవర్గాన్ని ఏడాది కాలం నుంచి రచ్చలు రాగింత్రాలు గ్రూపు రాజకీయాలు రౌడీయిజాలు గుండాయిజాలు కబ్జాలు ఎక్కువైపోయాయి ఇకనైనా పోలీసు వారు ఒక పార్టీకి కొమ్ము కాయకన్నా న్యాయం వైపు నిలబడి ప్రజలకు న్యాయం చేయాలి శెట్టిపల్లి గ్రామం మాజీ ఎంపీటీసీ శివయ్య వారి భార్య వెంకట రవణమ్మ పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి శివయ్య కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసు వారిని కోరుకుంటున్నాం అని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతి సిబ్యాల విజయభాస్కర్ కోరారు. మీడియా సమావేశంలో పాల్గొన్నవారు కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. వైఎస్సార్సీపీ నాయకులు గువ్వల బుచ్చిబాబు. అనిల్. సురేష్ కుమార్ రెడ్డి. పలువురు పాల్గొన్నారు..

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కామెంట్స్

**కర్నూలు జిల్లా :** దేవాలయం భూములను కొల్ల గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చీకటి జీవోను తీసుకోస్తున్నారు. దీనిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గా తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాము.న్యాయ పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నాము, ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తాం.రాష్ట్ర ప్రభుత్వానికి ఎండోమెంట్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఎటువంటి హక్కు లేదు. దీనిపై ప్రతి ఒక్కరి స్పందించాలి. పొప్పులు, బెల్లం అని దేవాలయా భూములను పంచుకుంటే తాము ఊరుకోం.క్యాబినెట్ లో ఈ నిర్ణయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యతిరేకించాలి.దేవాలయం భూముల లీజ్, జీవో లపై కూటమి ప్రభుత్వం లో భాగస్వామ్యం అయిన బిజేపి పార్టీ నేతలు స్పందించాలి.దేవుడి ద్రోహం చేసేందుకు చంద్రబాబు, కూటమి



ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తున్నాం న్యాయపోరాటం చేస్తాం.ప్రజలకు హామీలు అమలు చేయాలి, ఎన్టీఆర్ రామారావు ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచి మోసం చేస్తున్నారు.మహానాడులో జగన్ పై విమర్శలకు పరిమితమయ్యారు సూపర్ సిక్స్ హామీల ఊసే లేదు, ప్రభుత్వ భూములు అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారు ఎండోమెంట్ ల్యాండ్స్ టిడిపి నేతలకు ధారాదత్తం చేస్తున్నారు.సనాతన ధర్మం కాపాడే పవన్ కళ్యాన్ ఎక్కడున్నాడో తెలియడం లేదు.హిందూ దేవాలయ భూములు కొట్టేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదు..? హిందు ధార్మిక సంఘాలు అన్ని భూముల పరిరక్షణకు ముందుకు రావాలి..దేవాదాయ భూముల రక్షణకు వైసిపి న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంది.దేవాదాయ భూముల సవరణ బిల్లును పవన్ కళ్యాణ్ వ్యతిరేకించాలి

## నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు**
**- నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు**
**- లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**పటాన్ చెరు :** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని



కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు



ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డీఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్వరలో 3 సబ్ స్టేషన్ల ప్రారంభం





**- వేసవిలో ప్రజలకు కోతల్లేని నాణ్యమైన విద్యుత్తు అందించాం**
**- వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ పంపిణీ**
**- టెండర్ దశలో మరో నాలుగు సబ్ స్టేషన్లు**
**- ఐలాపూర్ లో 100 కోట్లతో 220/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కసరత్తు**
**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు** :శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని డిఈలు, ఏడిఈలతో విద్యుత్ సరఫరా, పంపిణీ అంశాల పైన ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లు తలెత్తకుండా కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించామని తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులను ఆయన అభినందించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇనుప స్తంభాలు వెంటనే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు వేలాడే పరిస్థితిలో ఉంటే నూతన తీగలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతనంగా రామచంద్రాపురం, అమీన్ పూర్ గోశాల, చక్రపురి కాలనీల పరిధిలో 15 కోట్ల రూపాయలతో 33/11 కెవి సామర్థ్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు పటాన్ చెరు మండలం పోచారం, సింఫనీ కాలనీ, రామేశ్వరంబండ, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవు తాయని తెలిపారు. తెల్లాపూర్ పరిధిలో 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణ దశలో ఉందని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో భవిష్యత్తు అవసరాల కోసం ఐలాపూర్ పరిధిలో 100 కోట్ల రూపాయలతో 220/33 కెవి సబ్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా రామ చంద్రాపురం, భారతీనగర్, పటాన్ చెరు డివిజన్లో పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఈ భాస్కరరావు, ఏడీఈలు సంజీవ్, దుర్గా ప్రసాద్, తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# 55వ ఆవిర్భావ దినోత్సవం సిఐటియు జెండావిష్కరణ



**కర్నూలు జిల్లా** ఐక్యత పోరాటం కార్మిక కర్షక రాజ్యస్థాపనే సిఐటియు లక్ష్యం సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు పతాకావిష్కరణ చేశారు సిఐటియు కార్యాలయం ముందు సిఐటియు మండల అధ్యక్షుడు పి గోవిందు అధ్యక్షతన జరిగిన సందర్భంగా వీరు మాట్లాడుతూ భారత దేశంలో అనతి కాలములోనే సిఐటియు కార్మికులు ఉద్యోగులు కర్షకులు సమస్యలపై రాజులేని ఉద్యమాలు నడిపిన నడిపిన సంఘం సిఐటి యు నే కొనియాడారు 1970 సంవత్సరంలో మహారాష్ట్ర లో కార్మికులు ఉద్యమాల సందర్భంగా సిఐటియు ఏర్పడిందని నేటికీ 55 సంవత్సరములు తో ముందుకు పోతుందని తెలిపారు 19 91 కేంద్ర ప్రభుత్వం ప్రపంచీకరణ సరళీకరణ ప్రైవేటీకరణ అమలు చేయడం వల్ల ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు హక్కులు కాలురాశి విధంగా సంస్కరణలు వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో కార్మికుల సమస్యలు తీసుకొని రాజీలేని ఉద్యమాలు నడపడం వల్ల అనేక ఫలితాలు సిఐటియు కార్మికులకు ఉద్యోగులకు అందించిందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు ఎన్డీఏ బిజెపి ప్రభుత్వాలు కార్మికులు ఉద్యోగులు పోరాడి సాధించుకున్న చట్టాలను నియంత్రితత్వ ధోరణితో నరేంద్ర మోడీ గారు హక్కులను నాశనం చేస్తున్నారని విమర్శించారు 44 కార్మిక చట్టాలను రద్దు పరచి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను తెచ్చిందని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాచుటీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లను కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని రిటైర్మెంట్ అయిన తర్వాత వీరికి 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు శ్రామిక మహిళలకు మెడికల్ సెలవులు సాధారణ సెలవులు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు కేంద్ర కార్మిక సంఘాలతో ప్రాంతీయ కార్మిక సంఘాలతో మమేకమై కార్మికులు పక్షాన సిఐటియు ముందుండి అక్రమ అరెస్టుకు గాని నిర్బంధాలుగాని బెదరకుండా సిఐటి యు సమరశీల ఉద్యమాలు చేస్తుందని తెలిపారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మన్న ముగింపు చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐకేఎస్ చేనేత నాయకులు జె నాగరాజు పి రాజు బి కేసన్న కృష్ణ రవికుమార్ ఆంటోనీ రాజు ఎం అబ్దుల్లా కార్మికులు పాల్గొన్నారు

# థైరాయిడ్.. జీవక్రియల రారాజు



మనిషి శరీరంలో హార్మోన్లను సమతుల్యం చేయడంలో కీలకపాత్ర పోషించేదే థైరాయిడ్ గ్రంథి. ఇది సక్రమంగా పనిచేయకపోతే హార్మోన్లన్నీ అసమతుల్యంగా మారిపోతాయి. దీంతో శరీర భాగాలు సక్రమంగా పనిచేయవు. దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందువల్ల థైరాయిడ్... పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలిమనిషి శరీరంలో హార్మోన్లను సమతుల్యం చేయడంలో కీలకపాత్ర పోషించేదే థైరాయిడ్ గ్రంథి. ఇది సక్రమంగా పనిచేయకపోతే హార్మోన్లన్నీ అసమతుల్యంగా మారిపోతాయి. దీంతో శరీర భాగాలు సక్రమంగా పనిచేయవు. దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందువల్ల థైరాయిడ్ పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రస్తుతం అధిక రక్తపోటు (బీపీ), డయాబెటిస్ వ్యాధుల్లానే థైరాయిడ్ సమస్య కూడా సాధారణంగా మారిపోయింది. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు లేవు. ఒక్కసారి థైరాయిడ్ సమస్య తలెత్తిందంటే జీవిత కాలం మందులు వాడాల్సిందే. వివిధ అనారోగ్యాలకు దారితీసే థైరాయిడ్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి ఏటా మే 25న 'ప్రపంచ థైరాయిడ్ దినం'గా పాటిస్తున్నారు. దీన్ని పురస్కరించుకుని థైరాయిడ్ సమస్యలు ఎన్ని రకాలు, అవి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, థైరాయిడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాల గురించి తప్పకుండా తెలుసుకోవాలి.థైరాయిడ్ గ్రంథి మనిషి శరీర జీవక్రియల్లో కీలకపాత్ర పోషిస్తుంది. మెడ భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే ఈ గ్రంథి థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి మానవ జీవక్రియల్లో%ఞ% అంటే, మనిషి పుట్టిన దగ్గరనుంచి మెదడు అభివృద్ధి, ఎత్తు పెరుగుదల, బాలికల్లో రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం వంటి వాటిలో కీలకపాత్ర పోషిస్తాయి. అయితే, థైరాయిడ్ సమస్యలు పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తాయి. అందువల్లే మహిళలు గర్భధారణకు ముందు తప్పనిసరిగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. లేకపోతే తల్లికి థైరాయిడ్ సమస్య ఉంటే పుట్టబోయే బిడ్డలో మెదడు వృద్ధి చెందకపోవచ్చు. సాధారణంగా గర్భం దాల్చిన 11-12 వారాల తర్వాతనే కడుపులో ఉన్న శిశువులో థైరాయిడ్ గ్రంథి ఏర్పడుతుంది. అంటే అప్పటివరకు పిండం అభివృద్ధి తల్లి థైరాయిడ్ గ్రంథిపైనే ఆధారపడి ఉంటుంది. గర్భధారణ సమయంలో తల్లి తీవ్రమైన థైరాయిడ్ సమస్యతో బాధపడుతూ ఉంటే దాని ప్రభావం కడుపులో శిశువు మెదడుపై పడుతుంది. వైద్యులను సంప్రదించాలి థైరాయిడ్ ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు వెంటనే ఎండోక్రైనాలజిస్ట్‌ను సంప్రదించాలి. వాళు సూచించిన ప్రకారం థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. ఎందుకంటే గర్భం దాల్చిన థైరాయిడ్ బాధిత గర్భిణులకు థైరాయిడ్ డోస్ వారి ఆరోగ్యస్థితి ఆధారంగా మార్చాల్సి ఉంటుంది. అంతేకాకుండా వారిని వైద్యులు సాధారణ గర్భిణుల కంటే జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

థైరాయిడ్ లోపంతో అనారోగ్య సమస్యలు

ఎదుగుదల లోపిస్తుంది.బాలికలు రజస్వల కాకపోవడం.పిల్లలు ఎత్తు పెరగకపోవడం.గర్భధారణలో అవరోధాలు.థైరాయిడ్‌లో రకాలుప్రధానంగా థైరాయిడ్‌లో మూడు రకాల రుగ్మతలు ఉంటాయి. 1. హైపో థైరాయిడ్, 2. హైపర్ థైరాయిడ్, 3. థైరాయిడ్ క్యాన్సర్. థైరాయిడ్ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే రుగ్మతను నియంత్రణలో ఉంచవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఎలాంటి పథ్యం అవసరం ఉండదు. ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అన్నిరకాల ఆహార పదార్థాలు తీసుకోవచ్చు.

1. హైపో థైరాయిడ్

థైరాయిడ్ గ్రంథి నుంచి వెలువడే హార్మోన్ల స్థాయులు రక్తంలో సాధారణం కంటే తక్కువగా ఉండే పరిస్థితి హైపో థైరాయిడ్ లేదా లో థైరాయిడ్. ఈ సమస్యను రక్త పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు.లక్షణాలుబరువు పెరగడం.నీరసంగా, డల్‌గా ఉండటం.వెంట్రుకలు రాలిపోవడం.మహిళల్లో నెలసరి సక్రమంగా రాకపోవడం.గర్భధారణ సమస్యలు.మెడ దగ్గర వాపు.పిల్లల్లో హైపో థైరాయిడ్ లక్షణాలుఎదుగుదల లేకపోవడం.మెదడులో పరిపక్వత రాకపోవడం.బాలికల్లో రజస్వల సమస్య.

2. హైపర్ థైరాయిడ్

రక్తంలో ఉండాల్సిన మోతాదు కంటే ఎక్కువ స్థాయిలో థైరాయిడ్ హార్మోన్లు ఉండటమే హైపర్ థైరాయిడ్. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే శరీరంలో జీవక్రియలు దెబ్బతిని తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.లక్షణాలు బరువు పెరిగిపోవడం. ఊబకాయం రావడం.గుండెలో దడ.గుండె వేగంగా కొట్టుకోవడం. ఎక్కువగా ఆకలి వేయడం.కాళ్లు చేతులు వణకడం.వెంట్రుకలు రాలిపోవడం.స్త్రీలలో నెలసరి సమస్యలు.గర్భధారణ సమస్యలు. అలసట.నీళ్ల విరేచనాలు.సరిగ్గా నిద్ర పట్టదు.ప్రధాన కారణాలు ఆటో ఇమ్యూనిటీ అనేది సర్వసాధారణ కారణంగా చెప్పవచ్చు. అంటే మన శరీరం మన కణజాలానికి వ్యతిరేకంగా యాంటిబాడీస్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతింటుంది. దానినుంచి విడుదలయ్యే హార్మోన్లలో వ్యత్యాసాలు ఏర్పడతాయి.వీటివల్ల హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలుంటాయి. అయితే ఈ ఆటో ఇమ్యూనిటీ సమస్య వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం ఉంటుంది. అదికాకుండా ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా థైరాయిడ్ వచ్చే అవకాశాలు ఉంటాయి. శరీరంలో అయోడిన్ స్థాయులు తగ్గితే కూడా థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలకు వయసుతో సంబంధం లేదు. ఏ వయసు వారికైనా రావచ్చు. కడుపులో ఉన్నప్పుడు శిశువుకు థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పరిపక్వత చెందకపోతే ఆ శిశువుకు పుట్టుకతోనే థైరాయిడ్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. నవజాత శిశువుల్లో థైరాయిడ్ లక్షణాలు కనిపించవు. కాబట్టి, పుట్టిన వెంటనే శిశువుకు కచ్చితంగా థైరాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు. నిర్ధారణ పద్ధతులు థైరాయిడ్ సమస్యను రక్తపరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. సాధారణంగా థైరాయిడ్ హార్మోన్లను టీ3, టీ4, టీఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్)గా పిలుస్తారు. థైరాయిడ్ టెస్టులు చేసినప్పుడు టీ3, టీ4, టీఎస్‌హెచ్ విలువల ఆధారంగానే రోగికి ఏరకమైన థైరాయిడ్ ఉందో నిర్ధారిస్తారు. టీ3, టీ4 తక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ ఎక్కువగా ఉంటే వారికి లో థైరాయిడ్ లేదా హైపో థైరాయిడ్ ఉన్నట్టుగా నిర్ధారిస్తారు. అదే హైపర్ థైరాయిడ్ రోగుల్లో అయితే టీ3, టీ4 ఎక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ తక్కువగా ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో వాపు ఉంటే అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా నిర్ధారిస్తారు.

చికిత్సా విధానంథైరాయిడ్ స్థాయిలు, వాటికి సంబంధించిన యాంటిబాడీస్ ఆధారంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. సాధారణంగా థైరాయిడ్ లక్షణాలు ఉండి, టీఎస్‌హెచ్ స్థాయులు ఎక్కువగా ఉంటే వెంటనే చికిత్స మొదలుపెట్టాలి. ఒక్కసారి థైరాయిడ్ చికిత్స ప్రారంభిస్తే ఇక జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది. హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్ రోగులకు చికిత్సా విధానం వేర్వేరుగా ఉంటుంది. లో థైరాయిడ్ రోగులకు 'థైరాక్సిన్' అనే థైరాయిడ్ హార్మోన్ మాత్రలు ఇస్తారు. రోగి రక్తంలోని థైరాయిడ్ విలువల ఆధారంగా మాత్రల డోసు సూచిస్తారు. ఇక హైపర్ థైరాయిడ్ రోగులకు మూడు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి థైరాయిడ్ మాత్రలు ఇవ్వడం. రెండోది 'రేడియో అయోడిన్ అబ్లేషన్' ఇస్తారు. ఇది చుక్కల మందు రూపంలో ఉంటుంది. ఈ మందు వేయడం వల్ల అధిక పరిమాణంలో ఉన్న థైరాయిడ్ హార్మోన్లు సాధారణ స్థాయికి వస్తాయి. థైరాయిడ్ గ్రంథిలో వాపు వచ్చి పరిమాణం పెరిగిన ప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే గ్రంథి పరిమాణం పెద్దగా ఉన్న ప్రతి ఒక్కరికీ సర్జరీ అవసరం ఉండదు. కొంత మందికి మాత్రమేకొన్నిసందర్భాలలోశస్త్రచికిత్స అవసరమవుతుంది

# రహదారుల నాణ్యతలో రాజీ పడవద్దు

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటాన్ చెరు డివిజన్లో చేపడుతున్న రహదారుల నిర్మాణ పనుల పరిశీలన**



**పటాన్ చెరు** :జీహెచ్ఎంసీ పరిధిలోని కాలనీలలో చేపడుతున్న రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో కోటి 55 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి, బిటి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. రోడ్ల నిర్మాణ సమయంలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాణాలకు భిన్నంగా రోడ్డు నిర్మాణం జరిగితే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకునే రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శివకుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు జిల్లా**
స్టేట్ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధిపై ప్రభు త్వ సర్వజన వైద్యశాల అధికారులు,మున్సిపల్, హార్టికల్చర్, తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ గారు

# యోగాంధ్ర కార్యక్రమం సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



**కర్నూలు జిల్లా** :రాష్ట్ర సచివాలయం నుండి యోగాంధ్ర - 2025, పీఎం సూర్య ఘర్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

# గుండె ఆరోగ్యం నుండి చర్మ సౌందర్యం వరకు మొలకలతో ఇంకా ఎన్నో లాభాలు..!



మొలకలలో ఉండే పోషకాలు మన శరీరాన్ని ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మొలకల్లో పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే వీటిలో కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉండటం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. కాబట్టి మొలకలు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి.మొలకలు కేవలం గుండెకు మాత్రమే కాదు.. శరీరంలోని ఇతర భాగాలకు కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ %జ%, విటమిన్ %ఖ%, ఫోలేట్, ఫైబర్, ఖనిజాలు, అనేక ఎంజైమ్ లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిపి మొలకలను సూపర్ ఫుడ్ జాబితాలో చేర్చాయి. వీటిలోని ఫైబర్ శరీరంలో జీర్ణక్రియను మెరుగుపరుస్తూ ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా సహాయపడుతుంది. దీని వల్ల కడుపులో ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు సులభంగా తగ్గిపోతాయి.మొలకల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్ ను తొలగించడానికి సహాయపడతాయి. ఇవి శరీరం లోపల ఉన్న కణాలను ఆరోగ్యంగా కాపాడుతూ కొత్త కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. కొల్లాజెన్ వల్ల చర్మం నిబ్బరంగా మెరుగైన రీతిలో ఉంటుంది. అందుకే మొలకలు చర్మ యవ్వనాన్ని కాపాడటానికి చాలా అవసరమైనవి.మొలకల్లో అధికంగా ఉండే విటమిన్ %జ% మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు నిరోధకంగా మారుతుంది. సీజనల్ ఫ్లూ, కఫం, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఒక విధంగా విటమిన్ C శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మొలకల్లో ఉండే ఫోలేట్, విటమిన్ K మెదడు పని తీరును మెరుగుపరుస్తాయి. ఫోలేట్ మానసిక శక్తిని పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే విటమిన్ K రక్త కణాల ద్వారా రక్త ప్రసరణకు సహాయపడటం వల్ల మెదడులో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. వీటి కారణంగా మన మెదడు చురుకుగా, జాగ్రత్తగా పని చేస్తుంది.మొలకల్లోని పోషకాల వల్ల శరీరం ఆరోగ్యవంతంగా ఉండటమే కాక మానసిక శాంతి, శక్తి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడటానికి కూడా సహకరిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో మొలకలను చేర్చుకోవడం వల్ల మీరు శరీరానికి కావాల్సిన పలు ముఖ్యమైన పోషకాలను సులభంగా అందించుకోవచ్చు.

# సడన్‌గా ఇంగ్లండ్‌కు కేఎల్ రాహుల్.. ఎందుకంటే



**ముంబై:** టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్. హుటాహుటిన ఇంగ్లండ్ వెళ్లనున్నాడు. సోమవారం అతను ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధం అవుతున్నాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు రెఢీ అవుతున్న సీనియర్ టీమిండియా క్రికెటర్.. ప్రిపరేషన్ కోసం ముందే వెళ్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపు ఆడిన కేఎల్ రాహుల్.. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో టూరు చేస్తున్న ఇండియా సీనియర్ల టెస్టు సిరీస్ కు ఎంపికైన అతను.. ప్రాక్టీసు కోసం ముందే ఇంగ్లండ్‌కు వెళ్లాలనుకుంటున్నాడు. దీని కోసం అతను బీసీసీఐ నుంచి పర్మిషన్ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు టెస్టు మ్యాచ్ ఆడనున్నది. మే 30వ తేదీ నుంచి క్యాంటర్ బరీలో తొలి టెస్టు జరగనున్నది అయితే ఆ మ్యాచ్‌ను రాహుల్ అందుకోలేడు. కానీ రెండవ మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతి పొందిన కేఎల్ రాహుల్.. తొందరగా ఇంగ్లండ్ వెళ్లేందుకు రెఢీ అయ్యాడు. సోమవారం ఇంగ్లండ్‌కు రాహుల్ వెళ్తున్నాడని, ఇండియా ఏ తరపున రెండో అనధికార టెస్టులో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.జూన్ 6వ తేదీన ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య రెండో అన్‌అఫీషియల్ టెస్టు ప్రారంభంకానున్నది. ఇక సీనియర్ మెన్స్ క్రికెట్ జట్టు జూన్ 13వ తేదీన ప్రాక్టీసు మ్యాచ్ ఆడనున్నది. 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జూన్ 20వ తేదీ నుంచి లీడ్స్‌లో ప్రారంభంకానున్నది.


# ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే నా భర్తకు విడాకులిస్తా






ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ప్రతిసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ.. 18వ సీజన్‌లో ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. లీగ్ దశ నుంచి అదరగొట్టిన బెంగళూరు జట్టు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత విజయంతో అంతిమ పోరుకు అర్హత సాధించింది. దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆనందాలకు అవధుల్లేవు. ఈ సారి ఎలాగైన ఉన్నారు.గురువారం మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో ఆర్సీబీ ఫ్యాన్స్ సందడి చేశారు. జట్టుకు మద్దతుగా పెద్ద ఎత్తున ప్లకార్డులను ప్రదర్శించారు. తమ అభిమాన క్రికెటర్‌కు ఛీరప్ ఇచ్చారు. ఈ క్రమంలో ఓ యువతి ప్రదర్శించిన ప్లకార్డ్ ఆసక్తికరంగా మారింది. ఈ సారి ఫైనల్లో ఆర్సీబీ జట్టు గెలవకపోతే తన భర్తకు విడాకులు ఇచ్చేస్తా అంటూ పేర్కొంది. 'ఈ సారి ఫైనల్లో ఆర్సీబీ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే.. నా భర్తకు విడాకులు ఇస్తా' అంటూ ప్లకార్డును ప్రదర్శించింది. దానిపై 'కింగ్ కోహ్లీ' హ్యాష్‌ట్యాగ్ జోడించింది. ప్రస్తుతం ఈ ఫొటో తెగ వైరల్ అవుతోంది.

# ఫైనల్లో ఆర్సీబీ గెలిస్తే పబ్లిక్ హాలిడే ప్రకటించాలి.. సీఎం సిద్ధరామయ్యకు ఫ్యాన్స్ విజ్ఞప్తి





ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ప్రతిసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ.. 18వ సీజన్‌లో ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. లీగ్ దశ నుంచి అదరగొట్టిన బెంగళూరు జట్టు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత విజయంతో అంతిమ పోరుకు అర్హత సాధించింది. దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆనందాలకు అవధుల్లేవు. ఈ సారి ఎలాగైన జట్టు గెలుస్తుందన్న ధీమాతో ఉన్నారు.కు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. బెలగావి జిల్లాకు చెందిన శివానంద్ మల్లనావర్ ఈ మేరకు సీఎంకు లేఖ రాశారు. ఈసారి ఫైనల్లో బెంగళూరు జట్టు గెలిస్తే ఆ రోజును కర్ణాటక ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సీఎంను కోరారు. అంతేకాదు ప్రతి ఏటా ఆ రోజును పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలన్నారు. ఆర్సీబీ విజయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర ు(ఆర్స ీ బీ).. అదరగొట్టింది. తమ చిరకాల కలను సాకారం చేసుకునేందుకు మరో అడుగు ముందుకేసింది. లీగ్ దశ జోరును కీలకమైన ప్లేఆఫ్స్‌లోనూ కొనసాగిస్తూ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించింది. వార్ వన్‌సైడ్ అన్నట్లు ఏకపక్షంగా సాగిన పోరులో ఆర్సీబీ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఘన విజయంతో 2016 తర్వాత తొలిసారి ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బెంగళూరు జట్టు ఐపీఎల్ ఫైనల్ చేరడం ఇది నాలుగోసారి. ఇంతకు ముందు 2009, 2011, 2016లో బెంగళూరు తుది పోరుకు అర్హత సాధించింది. అయితే, ఇప్పటివరకూ ఒక్కసారి కూడా కప్పు కొట్టలేదు.

# 14 ఏళ్ల ఐపీఎల్ స్టార్‌ను కలిసిన ప్రధాని మోదీ




**పాట్నా:** వైభవ్ సూర్యవంశీ .. ఐపీఎల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఆ 14 ఏళ్ల కుర్రాడు.. ఈ యేటి ఐపీఎల్‌లో సెంచరీ చేశాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఆ టీనేజర్‌ను ఇవాళ ప్రధాని మోదీ(%ూవీ వీశీఱఱ%) కలుసుకున్నారు. బీహార్ పర్యటనలో ఉన్న మోదీ.. పాట్నా విమానాశ్రయంలో వైభవ్‌ను మీట్ అయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశి వీర ప్రతాపం చూపించి కేవలం 35 బంతుల్లో సెంచరీ కొట్టిన విషయం సమయంలో.. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు.ఐపీఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశి మొత్తం 252 రన్స్ స్కోర్ చేశాడు. అయితే జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై అతను చెలరేగిన తీరు అద్వితీయం. తన స్ట్రోక్ ప్లేతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడతను.

# క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ




**సింగపూర్ :** సింగపూర్ ఓపెన్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 19-21, 21-16, 21-19తో ఏడోసీడ్ సాబర్ కర్యమన్, రెజా పాహ్లెవి(ఇండోనేషియా)పై అద్భుత విజయం సాధించింది. గంటా 14 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్‌ను చేజార్చుకున్న సాత్విక్, చిరాగ్ పుంజుకుని పోటీలోకి వచ్చారు.కండ్లు చెదిరే స్మాష్‌లకు తోడు నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించిన మన జోడీ వరుస గేముల్లో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో సింగిల్స్‌లో ప్రణయ్ 16-21, 14-21తో పొపోవ్(ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో పీవీ సింధు 9-21, 21-18, 16-21తో చెన్ యుఫీ(చైనా) చేతిలో ఓడి నిష్క్రమించింది. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్‌కపూర్, రుత్వికా శివానీ జంట పోరాటం ముగిసింది.

# బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు.. బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు



2024-25లో తగ్గిన ఫ్రాడ్.. నష్టాలు మూడింతల రిజర్వుబ్యాంక్ వార్షిక నివేదికలో వెల్లడి ముంబై, మే 29: బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది.2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ.12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 2023-24లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి. ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది.బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది.25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ.6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ.5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్లు సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ.500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ.10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యులేషన్‌లో రూ.10, రూ.20, రూ.50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి.బ్యాలెన్స్ షీట్ పెరుగుదల రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి.పసిడి నిల్వలు హైజంప్‌రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ.4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ.2,74,714.27 కోట్లుగా ఉన్నది.ఆర్బీఐ నివేదికలో కీలక అంశాలు..ముక్కలు చేసిన నోట్లతో కణ బోర్డులను తయారు చేస్తున్నారు.డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది రూ.234 కోట్లుగా ఉన్నాయి.ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ రిజర్వులు ఉన్నాయి. అంతక్రితం ఏడాది 822.10 మెట్రిక్ టన్నులు ఉన్నాయి.311.38 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి ఆస్తులు కలిగివుండగా, మిగతా 568.20 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్నది.గడిచిన ఆర్థిక సంవత్సరంలో అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల విలువైన పసిడిని కొనుగోలు చేసింది.


# నూతన గనులను సాధించుకోవాలి

### కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, :** వచ్చే రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలు డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తం కావాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు అందుబాటులోకి తీసుకురావచ్చని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి కోలిండియా, సింగరేణి ఉన్నతాధికారులు హాజరయ్యారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం హైదరాబాద్ సింగరేణిభవన్ నుంచి సమీక్షలో పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలని సూచించారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతిని మెరుగుపరచాలని కోరారు.రహస్య పత్రాలను లీక్‌చేస్తే కఠిన చర్యలు సింగరేణి సంస్థకు సంబంధించిన రహస్య సమాచారాన్ని బయటకు లీక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్) హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఒక సర్క్యులర్ జారీచేశారు. కంపెనీ రహస్య పత్రాలు తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు ఉద్యోగులను, అధికారులను బెదిరిస్తున్నట్టు, ఒత్తిడికి గురిచేస్తున్నట్టు తెలుస్తున్నదని, అలాంటి వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా లెక చేయాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.

# పసిడి కొనుగోళ్లకు ధరల షాక్



2025-26లో 10 శాతం వరకు తగ్గనున్న డిమాండ్: ఇక్రా నివేదికలో వెల్లడి ముంబై, మే 29: రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారం ధరలు 33 శాతం పెరగడం ఇందుకు కారణమని తెలిపింది. 2024-25లో కడ్డీల వినిమయం 17 శాతం, నాణేలు 25 శాతం చొప్పున పెరిగాయని పేర్కొంది. అంతర్జాతీయంగా మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూపు హెడ్ జితిన్ మక్కర్ తెలిపారు.ఈ ఏడాది కడ్డీలు, నాణేల డిమాండ్ 10 శాతం మించే అవకాశాలు లేదని ఆయనస్పష్టంచేశారు. రిటైల్ విస్తరణ, అసంఘటిత విభాగం అధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదంటున్న ఆయన.. పెరుగుతున్న ధరల కారణంగా వినియోగం తగ్గుతున్నప్పటికీ, పండుగ సీజన్‌లో డిమాండ్ తగ్గే అవకాశాలు లేవని స్పష్టంచేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారు ఆభరణాల వినిమయం విలువలో గణనీయమైన 28 శాతం పెరుగుదల కనిపించింది. ఈ ఏడాది కూడా ఇదే తరహా పెరుగుదల ఉంటుందని పేర్కొంది.ధరలురికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. పెరిగే అవకాశాలు తక్కువే..ప్రస్తుతం కొనసాగుతున్న బంగారం ధరలు ఈ ఏడాది ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలున్నాయని ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా ఏదైనా అనిశ్చిత పరిస్థితులు నెలకొంటే తప్ప ధరల్లో పెద్దగా మార్పులు ఉండవని తెలిపింది.రూ.500 తగ్గిన తులం ధర గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.500 దిగొచ్చింది. దీంతో పదిగ్రాముల విలువ రూ.99 వేల దిగువకు రూ.98,500కి పడిపోయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతే స్థాయిలో తగ్గి రూ.98 వేలుగా నమోదైంది. కానీ, వెండి ధరలు యథాతథంగా ఉన్నాయి. కిలో వెండి రూ.1,00,000గా ఉన్నది.


## భైరవం' సినిమా రివ్యూ.. ముగ్గురు హీరోలు హిట్ కొట్టారా?



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం, ప్రమోషనల్ కంటెంట్ సినిమా బజ్ ఇవ్వడంతో సినిమాపై హైప్ ఏర్పడింది. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. మరి తెలుగు ప్రేక్షకులుని ఎంతలా మెప్పించింది? గ్యాప్ తీసుకొని వచ్చిన ఈ ముగ్గురు హీరోల ఖాతాలో హిట్ పడిందా ? రివ్యూలో చూద్దాంకథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహితస్య) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్లై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.కథా విశ్లేషణ: ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని అయ్యాడు.చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెష్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్పై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం%ొ% ఇవన్నీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.ఫస్ట్ మంచి కథనానికి బీజం వేస్తుంది. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టుకోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది.నటీనటులు నటన: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చారు. తెరపై వారి కెమిస్ట్రీ ఓ కొత్త ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ఒకరెక్కువ ఒకరు తక్కువ అని కాకుండా ముగ్గురూ పాత్రల్లో ఒదిగిపోయారు. బెల్లంకొండ యాక్షన్ లో ఆకట్టుకున్నాడు. పూనకాలు ఎలివేషన్లు మాస్ ని మెప్పించేలా వున్నాయి. మనోజ్ పవర్ ఫుల్ గా కనిపించాడు. తన ప్రజెన్స్, డైలాగ్ చెప్పే తీరు కమర్షియల్ సినిమాకి పర్ఫెక్ట్. నారా రోహిత్ తన పరిణతి చూపించాడు. తన పాత్రలో ఒదిగిపోయాడు. లవ్ స్టోరీలు ఈ కథలో సింక్ అవ్వలేదు. అతిథి శంకర్, ఆనంది, దివ్యా పిళ్లై పాత్రలు చెప్పుకునేలా లేవు. వెన్నెల కిషోర్ నవ్వించలేపోయాడు. జయసుధ ఎప్పటిలానే హుందాగా కనిపించారు. మిగతా నటులు పరిధిమేర కనిపించారు.టెక్నికల్ గా: టెక్నికల్ గా సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ప్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్ కి నచ్చే ఎంటర్టైనర్ ని ఇవ్వగలిగాడు.ప్లస్ పాయింట్స్ కథ నేపథ్యం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటన మాస్ యాక్షన్, నిర్మాణ విలువలు మైనస్ పాయింట్స్ కొత్తదనం లేని కథనం ఫోర్స్ గా అనిపించే కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్

రేటింగ్: 3/5

## విజయ్ దేవరకొండకు 'కాంతారావు స్మారక పురస్కారం.. స్పందించిన నటుడు



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు."గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను".అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకోచ్చాడు.

## శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్




ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. వేకువజామున ఆలయానికి చేరుకున్న శ్రీకాంత్ కుటుంబానికి ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు ఆలయానికి సమీపంలో ఉన్న రాఘవేంద్ర మఠంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. అనంతరం, శ్రీ సోమస్కంద మూర్తి సమేత జ్ఞాన ప్రసూనాంబికాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దర్శనం అనంతరం, మృత్యుంజయ స్వామి సన్నిధిలో వేద పండితులు శ్రీకాంత్ కుటుంబానికి వేద ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు, ప్రసాదాలను కూడా బహూకరించారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

## జార్జియాలో 'అఖండ 2'.. షూటింగ్



నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది.బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఓవర్సీస్‌లో తేలిపోయిన 'హరి హర వీర మల్లు' ప్రీ-సేల్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరి హర వీర మల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 12, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ఇతర నటీనటులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎమ్.ఎమ్. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్‌లు ప్రారంభమయిన విషయం తెలిసిందే. అయితే, తాజా నివేదికల ప్రకారం, ఈ చిత్రం ప్రస్తుతం 94,000 డాలర్ల (సుమారు ?78 లక్షలకు పైగా) ప్రీ-సేల్స్ వసూలు చేసినట్లు తెలుస్తోంది.అయితే, సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, 'హరి హర వీర మల్లు' ప్రస్తుత అడ్వాన్స్ బుకింగ్‌లు పెద్ద స్టార్ హీరోల సినిమాలతో పోలిస్తే కొంత నెమ్మదిగా ఉన్నాయని తెలుస్తోంది. సాధారణంగా, తెలుగు సూపర్ స్టార్ల సినిమాలు ప్రీమియర్లకు 10-12 రోజుల ముందు నుంచే 250 నుండి %వి%500 వరకు ప్రీ-సేల్స్ వసూలు చేస్తాయి'పుష్ప 2', 'కల్కి 2898 ' వంటి భారీ ప్రాజెక్టులతో పోలిస్తే, ఈ సినిమాకు పెద్దగా ప్రీ-రిలీజ్ హైప్ లేకపోవడం దీనికి ఒక కారణం కావచ్చని అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ, విడుదల తేదీ దగ్గర పడే కొద్దీ, ముఖ్యంగా థియేట్రికల్ ట్రైలర్ విడుదలైన తర్వాత బుకింగ్‌లు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉందని చిత్ర పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను.. కన్నడ భాష వివాదంపై కమల్ హాసన్




మిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ (%ఖుఝశ్రీ ఝుయిఅ%) చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కన్నడ (%ఖుఅఋఝు%) భాషపై చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయన బహిరంగ క్షమాపణలు (%జూబఎశ్రీఅఎ ఖజూశీశ్రీశీ-స్త్రఎ%) చెప్పాలనే డిమాండ్లు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కమల్ హాసన్ స్పందించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. తప్పు చేసి ఉంటేనే క్షమాపణలు చెప్తానని స్పష్టం చేశారు. 'నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు' అంటూ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు.ఇంతకీ ఏం జరిగిందంటే..?కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు.'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?' అని ధ్వజమెత్తారు.

## వినాయక చవితికి 'మాస్ జాతర'



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ఉపశీర్షిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా ఆగస్ట్ 27న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు స్పందన లభిస్తున్నదని,వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులు కలబోసిన పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్‌ఫోర్‌సినిమాస్,దర్శకత్వం: భాను భోగవరపు.

## పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే.. స్పందించిన నటి



టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే ఇటీవల ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ వార్తలపై స్పందించింది రాధికా ఆప్టే. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్లు తనకే తెలియదని రాధికా ఆప్టే సరదాగా చెప్పారు. ఇలాంటి ఊహాగానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తాయని, ఈ వార్తల గురించి తనకేమీ తెలియదని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలు చాలా ఫన్నీగా అనిపిస్తాయని వెల్లడించారు.దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం.

## గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు శ్రీకారం



ఉత్తమ చిత్రం 'కల్కి 2898ఏడీ' ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ప్రతిభావంతులైన సినీ కళాకారులను ప్రోత్సహిస్తూ 1964లో నెలకొల్పిన నంది అవార్డుల స్థానంలో ప్రజా కళాకారుడు గద్దర్ పేరిట 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు'లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన విషయం విదితమే. గురువారం హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ కార్యాలయంలో 2024వ సంవత్సరానికి సంబంధించిన ఫిల్మ్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో జ్యూరీ చైర్మన్ జయసుధ అవార్డుల వివరాలను వెల్లడించారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు రాగా, వాటిని నిష్పక్షపాతంగా పరిశీలించిన అనంతరం విజేతల పేర్లను ప్రకటించడం జరిగిందని జ్యూరీ చైర్మన్ జయసుధ తెలిపారు. 2014 నుంచి 2023 వరకు ప్రకటించాల్సిన ఉత్తమ చిత్రాల వివరాలను త్వరలో వెల్లడిస్తామని దిల్ రాజు పేర్కొన్నారు.తొలిసారిగా ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ అవార్డుల్లో ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని గెలుచుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్, మా నిర్మాతలు, పుష్ప టీమ్ మొత్తానికి చెందుతుంది. ఈ పురస్కారాన్ని నా అభిమానులకు అంకితమిస్తున్నా. మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలే నాలో స్ఫూర్తినింపుతున్నాయప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన ప్రతిష్టాత్మక పానిండియా చిత్రం 'కల్కి 2898ఏడీ' ప్రథమ ఉత్తమ చిత్రంగా ఎంపిక కాగా, రూరల్ తెలంగాణ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన 'పొట్టేల్' ద్వితీయ ఉత్తమ చిత్రంగా ఎంపికయ్యింది. దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన 'లక్కీభాస్కర్' తృతీయ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఇక ఉత్తమ నటుడిగా 'పుష్ప 2' చిత్రానికి గాను అల్లు అర్జున్ ఎంపిక కాగా, ఉత్తమ నటి అవార్డును '35 చిన్న కథకాదు' చిత్రానికి గాను నివేదా థామస్ గెలుచుకున్నారు. దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), అనన్య నాగళ్ల (పొట్టేల్), దర్శకులు సుజిత్, సందీప్ (క) ,ప్రశాంత్‌రెడ్డి, రాజేష్ కల్లేపల్లి (రాజు యాదవ్), ఫరియా అబ్దుల్లా ('మత్తు వదలరా 2'లోని 'ర్యాప్' సాంగ్‌కి) స్పెషల్ జ్యూరీ అవార్డులను గెలుచుకున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com